రాజ్యాంగం అనుమతించక పోయినా...
## మూడోసారి అధ్యక్షుడినయ్యే ఛాన్స్
జోక్ కాదు, నిజమే చెబుతున్నాను అన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్



2

కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ మంగళవారం 1 ఏప్రిల్ 2025
సంపుటి: 14, సంచిక: 359 పేజీలు 7, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



2

## ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం
కాకినాడ పోర్టులో జెండా ఊపి ప్రారంభించిన మంత్రి ఉత్తమ్

ఆ భూముల్లో హెచ్‌సీయూకు
# ఇంచు భూమి కూడా లేదు
ప్రభుత్వమే భూ యజమాని అని కోర్టు నిర్ధారించింది
ప్రైవేట్ సంస్థకు 21 ఏళ్ల క్రితం కేటాయించిన భూమి
భూమికి సంబంధించిన వివాదం కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది
తేల్చి చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్ మార్చి 31(నిఘా న్యూస్) హెచ్‌సీయూ భూములపై బీజేపీ నేతల విమర్శలతో తెలంగాణ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అక్కడ ఉన్న నాలుగు వందల ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని ప్రాజెక్టులో హెచ్‌సీయూ భూమి లేదని ప్రభుత్వం తెలిపింది. మేమే భూ యజమానులమని కోర్టు ద్వారా నిరూపించుకున్నామని, ప్రైవేట్ సంస్థకు 21 ఏళ్ల క్రితం కేటాయించిన భూమిని.. న్యాయ పోరాటంతో దక్కించుకున్నామని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. వేలం, అభివృద్ధి పనులు అక్కడ ఉన్న రాళ్లను దెబ్బతీయవని, అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2004లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ..మిగతా 2లో



హెచ్‌సీయూలో
## కాంగ్రెస్ అరాచకం



ఫ్యూచర్ సిటీలో 45 వేల ఎకరాలు అమ్ముకో బోతున్నడు
హెచ్‌సీయూకి చెందిన 400 ఎకరాలు ఎందుకు
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2

భూములు అమ్మి...
## రాష్ట్రాన్ని పాలిస్తారా
హెచ్‌సీయూలో లాఠీచార్జ్ దారుణం
విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి మానవత్వం లేదా
బీజేపీ కేంద్ర మంత్రి బండి ఆగ్రహం



2

# త్వరలోనే...
# మోడీ రిటైర్మెంట్!
## ఆర్ఎస్ఎస్ ఆలోచన కూడా ఇదేనా
జాతీయ స్థాయిలో నాయకత్వ మార్పు కోసం ఆర్ఎస్ఎస్ ఒత్తిడి
శివసేన నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు



ముంబై మార్చి 31(నిఘా న్యూస్) జాతీయ స్థాయిలో నాయకత్వ మార్పు కోసం ఆర్ఎస్ఎస్ ఒత్తిడి తెస్తోందని శివసేన నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్ఎస్ఎస్ ఇప్పుడు తదుపరి బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో బీజీగా ఉంది. ప్రధాని మోడీ పర్యటన సంఘ పరివార్‌లోని విస్తృత రాజకీయ ఎత్తుగడలో భాగమని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీపై నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇటీవల నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని సందర్శించడంపై శివసేన యూబీటీ- నాయకుడు సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పదవీ విరమణ ప్రణాళికలను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు మోడీ తెలియజేశారని పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోడీ వారసుడి లోని ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తుందని ఆయన తెలిపారు. నాకు తెలిసినంత వరకు గత 10-11 సంవత్సరాలలో మోడీ జీ ఎప్పుడూ కూడా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించలేదు. ఇప్పుడు సందర్శించడం చూస్తుంటే కేవలం వారిసుడి ఎంపిక సందర్భంగానే ..మిగతా 2లో





## మళ్లీ పెరిగిన
# టోల్ చార్జీలు
నేటి నుండి అమలులోకి రానున్నట్లు ప్రకటన

హైదరాబాద్ మార్చి 31(నిఘా న్యూస్) హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుపై టోల్ చార్జీలు మరోసారి పెరిగాయి. పెరిగిన చార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తాయని ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ వెల్లడిరచింది. హెచ్ ఎండీఏ పరిధిలోని ..మిగతా 2లో

హైదరాబాద్‌లో వాన్‌గార్డ్...
# గ్లోబల్ జీసీసీ కేంద్రం ఏర్పాటు
సీఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ



హైదరాబాద్ మార్చి31(నిఘా న్యూస్) ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకట్కెన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ-డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన ..మిగతా 2లో

పీ4 పేరుతో ప్రజలను
## ఏప్రిల్ ఫూల్ చేశారు



చంద్రబాబు ఎంత సంపద సృష్టించారో చెప్పాలన్న అంబటి
అసమర్థుడిని రాష్ట్రంపై రుద్దేందుకు బాబు ప్రయత్నం
పవన్ కళ్యాణ్‌కు నెలవారి ప్యాకేజీ
వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు

2

## సన్‌రైజర్స్‌ను బెదిరించిన హెచ్‌సీఏ?
అదనపు టికెట్ల కోసం హెచ్‌సీఏ ఒత్తిడి
విజిలెన్స్ విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ మార్చి31(నిఘా న్యూస్) హైదరాబాద్ క్రికెట్ సంఘం, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరుగుతున్న వివాదం చర్చనీయాంశంగా మారింది. కాంప్లిమెంటరీ పాస్‌లు కోసం హెచ్‌సీఏ ఉన్నతాధి కారులు ఎస్ఆర్‌హెచ్ ..మిగతా 2లో

యువ వికాసం పథకం
## గడువు పొడిగింపు
5వ తేదీ నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన
అధికారులతో భట్టి వీడియో వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్ మార్చి 31(నిఘా న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ-సిఎం భట్టి విక్రమార్క తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో ..మిగతా 2లో



ఎయిర్ అంబులెన్స్‌లో కొడాలి నాని
## ముంబైకి తరలింపు

అమరావతి మార్చి 31 (నిఘా న్యూస్) మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానిని మెరుగైన చికిత్స కోసం ముంబ్కెకి తరలించారు. కొద్దిరోజుల క్రితం కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గుర్కెన విషయం తెలిసిందే. గత ఐదు రోజులుగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు-ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. గుండెకు సంబంధించిన సమస్యతో మాజీ మంత్రి బాధపడుతున్నారు. ఈ క్రమంలో మెరుగ్కెన వైద్యం కోసం కుటుంబసభ్యులు ఆయనను ప్రత్యేక విమానంలో ముంబ్కెకు బయలుదేరి వెళ్లారు. మెరుగ్కెన చికిత్స కోసం ముంబ్కెకి తరలించినట్లు చెబుతున్నప్పటికీ గుండె ..మిగతా 2లో

2029 లోగా ఐదు లక్షల
## ఐటి ఉద్యోగాలు
ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్‌గా విశాఖ
అంతర్జాతీయ సదుపాయాలతో మరిన్ని స్టేడియాల నిర్మాణం
ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించిన లోకేశ్



విశాఖపట్టణం మార్చి 31 (నిఘా న్యూస్) విశాఖను ఆంధ్రప్రదేశ్ ఐకానిక్ క్యాపిటల్ గా మార్చుతామని, విశాఖ రీజియన్ పెట్టుబడులకు కేంద్రంగా మారుతోందని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆర్థికవృద్ధిలో విశాఖను దేశంలోనే ఐదవ స్థానంలో నిలపాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. విశాఖను ఒక బ్రాండ్ గా మార్చుతాం. విశాఖలో 2029లోపు 5 లక్షల ఐటీ- ..మిగతా 2లో

# అన్నా క్యాంటీన్‌లో ఎమ్మెల్యే జ్యోతుల అన్నదానం

## ఈ వారం అన్నా క్యాంటీన్ దాత దిడ్డి చక్రవర్తి



**జగ్గంపేట మార్చి 31 (నిఘా న్యూస్)**
కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ దిడ్డి వెంకట్రా రాజు వెంకటరత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి మనవలు చక్రవర్తి, వెంకట్రారాజు ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను టీటీడీ పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత మూడు సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జగ్గంపేట అన్న క్యాంటీన్ టెండర్లు గెలవడం జరిగిందని జగ్గంపేటలో ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, యల్లమిల్లి సీఎం, వేములకొండ జోగారావు, బద్ది సురేష్, తెలగ రెడ్డి భద్రరావు, కాటేపల్లి భద్రరావు, దేగల సత్తిబాబు, తెలగ రెడ్డి ప్రకాష్, దొమ్మ శ్రీను, వల్లభ శెట్టి కోటేశ్వరరావు, అర్జీ రాంబాబు, తణుకు దుర్గారావు, చింతపల్లి భద్రం, కాపుగంటి బాబులు, దార్లంక నూకరాజు మల్లేపల్లి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ వీరయ్యకు పదవీ విరమణ సన్మానం



**కరీంనగర్ మార్చ్ 31 (నిఘా న్యూస్)**
కరీంనగర్ కమీషనర్ లోని సిసిఎస్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన ఏఎస్ఐ వీరయ్యను సిసిఎస్ అధికారులు తోటి ఉద్యోగులు సోమవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. పదవి విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబంతో సమయం గడపాలన్నారు. సిసిఎస్ ఏసిపి కాశయ్య, ఏఎస్ఐ వీరయ్యకు పూలమాలవేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్సైలు శేఖర్,నాగరాజులతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు మార్చి 31 (నిఘా న్యూస్)**
నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి, సర్వమానవ సమత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని చెప్పారు. అల్లాహ్ దీవెనలతో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు.క్రమశిక్షణతో ఉండడం, ఐకమత్యంతో మెలగడం,ఈ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని తెలిపారు. మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని ఈ పండుగను ముస్లిం సోదర సోదరీమణులు సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ఆర్ఎంవో డా. శారద పదవీ విరమణ



**పలమనేరు మార్చి 31(నిఘా న్యూస్)**
పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ శారదమ్మ పదవి విరమణ కార్యక్రమానికి హాజరై ఆమె సేవలను కొనియాడిన పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి ఈ భవిష్యత్ జీవితం బాగుండాలని ఈ ప్రాంత ప్రజలకు సేవలందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణా రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ మమతారాణి, ఆసుపత్రి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్, మంజుల లతో పాటు టీడీపీ నాయకులు బ్రహ్మయ్య, గిరి, కోటి ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## పాశాలమ్మ వారి దేవాలయ పునః ఆగమన ప్రతిష్ట



**కోరుకొండ మార్చి 31 (నిఘా న్యూస్)**
సీతానగరం మండలం ముగ్గళ్ళ గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ అమ్మవారి ఆలయం పునః ఆగమన ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ , జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి ఈ సందర్భంగా ప్రతిష్ఠా మహోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కి పూలమాలతో ఘన స్వాగతం పలికిన, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు అనంతరం అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భోగభాగ్యాలతో ఉండాలని అమ్మవారి కృప ప్రతీ ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న మడత వెంకట్ గౌడ్



**ఇల్లందు మార్చి 31 (నిఘా న్యూస్ )**
ఇల్లందు పట్టణంలోని పలు ఈద్గాలలో ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముడత వెంకట్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు ఎంతో భక్తి శ్రద్ధలతో నెలరోజుల పాటు ఉపవాసాలు ఉంటూ పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్ పండగ అన్నారు, ఈ కార్యక్రమంలో ఏక్తా హౌస్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో మాజీ ఎంపీ నామ విస్తృత పర్యటన



**ఖమ్మం మార్చి 31(నిఘా న్యూస్)**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత,ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం పర్యటించారు.అశ్వారావుపేట,సత్తుపల్లి నియోజకవర్గాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వర రావులతో కలసి పాల్గొన్నారు. ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సూరంపాలెం గ్రామంలో జరిగిన మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు సోదరుడు రమేష్ దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలసి పాల్గొని రమేష్ చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించి మోరంపూడి అప్పారావుతో పాటుగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం సత్తుపల్లి పట్టణంలో గాదే సత్యనారాయణ, రూరల్ మండలం తాళ్లమడ గ్రామానికి చెందిన మందలపు సుబ్బారావు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో కలసి వెళ్లి పరామర్శించారు. అలానే వేంసూరు మండలం, ధూళ్ల కొత్తూరు గ్రామానికి చేరుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పలపాటి సుబ్బారావు దశదిన కర్మ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులతో కలసి పాల్గొని సుబ్బారావు చిత్రపటానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, అవినేని శేషయ్య, కనకమేడల సత్యనారాయణ, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మధిర టౌన్ నాయకులు,మొండితోక జైకర్, రంగశెట్టి కోటేశ్వరరావు,కొరారి రాఘవరావు,గొడ్డేటి మాధవరావు,తన్నీరు రవి,బిఆర్ఎస్ నాయకురాలు వగ్గేలా పూజ, ములకలపల్లి మాజీ ఎంపీపీ మట్ల నాగమణి, చంద్రుగొ%శీ%డ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దారా వెంకటేశ్వరావు(బాబు), అన్నపురెడ్డిపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ నరకుళ్ల సత్యనారాయణ,చంద్రుగొండ టౌన్ పార్టీ అధ్యక్షులు సురా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సి యు భూములు అమ్మవద్దు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్



**ముస్తాబాద్ మార్చి 31(నిఘా న్యూస్)**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సియు) భూములను ప్రభుత్వం అమ్మడానికి చూస్తుందని ఆ భూములను అమ్మకుండా చేస్తున్న పోరాటం విద్యార్థులను అక్రమంగా ఇష్టానుసారంగా అరెస్టు చేయడం ప్రభుత్వ వైఖరి సరైంది కాదని భూములు అమ్మక నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహ రించుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ శాంతియుతంగా పోరాటం చేస్తున్న విద్యార్థులపై లాటి చార్జీలు చేస్తూ అక్రమంగా అరెస్టు చేయడం ఆవేదన కలిగిస్తుందన్నారు.ఒకవైపు ప్రజాపాలన అంటూనే ప్రశ్నిస్తున్న విద్యార్థుల గొంతు నొక్కేయడం కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని పేర్కొన్నారు. ఎంతోమంది విద్యార్థుల ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులపై లాఠీ చార్జ్ చేస్తూ విద్యార్థులను భయాందోళనలకు గురి చేసి యూనివర్సిటీ భూములు ప్రవేట్ కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం అమ్మడానికి చూస్తుందన్నారు.వెంటనే విక్రయించే ఆలోచన మానుకోవాలని లేని యెడల ఏఐఎస్ఎఫ్ గా విద్యార్థుల అంతా ఒకటి చేసి రాష్ట్రాల జిల్లాల వ్యాప్తంగా మండలాల వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# బొడ్డు హెర్నియాను నిర్లక్ష్యం చేస్తే అనారోగ్య సమస్యలు
## శస్త్ర వైద్యులు డా. జాకీర్ హుస్సేన్



**నాంపల్లి మార్చి 31 (నిఘా న్యూస్)**
హెర్నియా రకాల్లో బొడ్డు హెర్నియా ఒకటని శస్త్ర చికిత్స విభాగపు అధికారి (హెచ్ ఓ డి) శస్త్ర వైద్యులు (సివిల్ సర్జన్) డాక్టర్ జాకీర్ హుస్సేన్ వెల్లడించారు. బొడ్డు చుట్టూ ఉదర కండరాలు మూసుకుపోవడం కారణంగా విఫలమైనప్పుడు హెర్నియా ఏర్పడుతుందని పేర్కొన్నారు. కండరం లేదా కణజాలాలలో బలహీనత లేదా రంధ్రం ద్వారా అవయవ కణజాలం బయటకు రావడం వల్లనే బొడ్డు హెర్నియా ఏర్పడుతుందని పేర్కొన్నారు. మహిళలే ఈ వ్యాధికి అధిక అధిక శాతం గురి అవుతారని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్ధిఖా ఆధ్వర్యంలో తనతో పాటు ఆర్. ఎం. ఓ శస్త్ర వైద్యులు డాక్టర్ క్రాంతి కిరణ్, శస్త్ర వైద్యులు డాక్టర్ కిషోర్ తో కలిసి నెలకు 80 నుండి, 90 మందికి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని తెలిపారు. అపెండిసైటిస్, హెర్నియాలు, పిత్తాశయం రాళ్లు, అండాశయ తిత్తి, రొమ్ము గడ్డలు, హైడ్రోసిల్స్, అర్షమొలలు తదితర శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని వివరించారు. అధిక సంఖ్యలో నిరుపేదలే ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకుంటున్నారని స్పష్టం చేశారు. కారణాలు కండరాల లేదా చుట్టుపక్కల లో బలహీనత, ఊబకాయం, గాయం, దీర్ఘకాలిక దగ్గు, పేగు కదలిక సమయంలో ఒత్తిడి, ధూమపానం, కొందరిలో పుట్టుకతో ఉండి కాలక్రమేణా అభివృద్ధి చెందడం, మహిళల్లో రక్తహీనత, పోషకాహార లోపం, బొడ్డు హెర్నియా అనేది మహిళల్లోనే అధిక శాతం వ్యాపిస్తుందని కారణాలు సూచించారు. లక్షణాలు హెర్నియా ప్రభావంతో కడుపునొప్పి, బొడ్డు భాగంలో నొప్పి, తేలికపాటి నొప్పి నుండి తీవ్రమైన నొప్పి వస్తుందని తెలిపారు. బరువు వస్తువులు ఎత్తినప్పుడు నొప్పి తీవ్రతరం అవుతుందని లక్షణాలు వివరించారు. హెర్నియా చికిత్స ఓపెన్ హెర్నియా రిపేర్ సర్జరీ హెర్నియా సైట్ దగ్గర కోత చేసి పొడుచుకు వచ్చిన కణజాలాన్ని తిరిగి యధా స్థానంలో జాలి (మెష్ తో) పాటు అమర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. హెర్నియా శస్త్ర చికిత్స తర్వాత డాక్టర్ల సూచనల ప్రకారం విశ్రాంతి తీసుకోవడం, మద్యం, ధూమపానం నిషేధించడం ఉత్తమం అని హితబోధ చేశారు. బొడ్డు హెర్నియా ను నిర్లక్ష్యం వహిస్తే మాత్రం ఇతర అవయవాలకు అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని స్పష్టంగా సూచించారు. ప్రైవేట్ ఆస్పత్రులలో బొడ్డు హెర్నియా శస్త్ర చికిత్స చేసుకుంటే సుమారుగా రూ.. 60 వేల నుంచి 70 వేల రూపాయల వరకు రుసుము తీసుకుంటారని చెప్పారు. కావున నిరుపేద ప్రజలు ఆర్థిక నష్టం కాకుండా నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహేశ్వరంలో రంజాన్ వేడుకలు



**మహేశ్వరం మార్చి 31(మెగా న్యూస్)**
మహేశ్వరం మండల కేంద్రంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లింలు సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లును జిల్లా మాజీ వక్ఫ్బోర్డు చైర్మన్ యం.ఏ సమీర్, ముస్లిం సోదరులు ఇమామ్, హైమత్, ఫరీద్ ఆజాం ,ఆదిల్, లయక్, సత్తార్ సాజిద్, నవాజ్ , ముదీ సర్ తదితరులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# తల్లిదండ్రుల కాలు చేయి విరిచేసిన కొడుకు
## పండగ పూట వృద్ధ దంపతులపై కొడుకు, కోడలు పైశాచికం



**పలమనేరు మార్చి 31(నిఘా న్యూస్)**
సమాజంలో కొడుకు పుడితే చాలనుకుంటారు. ఇంటి పేరు నిలబెడతాడని గొప్పలు చెప్పుకుంటారు. పెం పకం నుంచి పెళ్లిళ్ల ఆస్తి పంపకాల వరకు సుపుత్రు డికే సముచిత స్థానం కల్పిస్తారు. కానీ ఇందులో చాలా మంది కుమారులు జీవిత చరమాంకంలో తల్లిదండ్రు లను గాలికి వదిలేస్తున్నారు. ఆస్తి పాస్తులను తనపే రున రాసుకుని అనాథశ్రమాలలో వదిలేస్తున్నారు. ఇది చాలదన్నట్లు ఇంటిపని.. వంట పనిచేయలేదంటూ వేధింపులకు గురిచేస్తున్నారు. మరికొందరు తమకు చెడు చేస్తున్నారన్న ఉద్దేశంతో ఆకారణంగానే ద్వేషం పెంచుకుంటున్నారు. అల్లారుముద్దుగా పెంచిన అమ్మా నాన్నలపైనే పిడుగుద్దులు కురిపిస్తున్నారు. ఇలాంటి ఘటనే చౌడేపల్లె మండలంలో చోటు చేసుకుంది.మండలంలోని ఏ.కొత్తకోట పంచాయతీ, అంకుతోటపల్లెకు చెందిన చిన్నపరెడ్డి (90), రాజమ్మ(85)కు ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కుమార్తెలకు వివాహం చేసి మెట్టినింటికి పంపించారు. కుమారుడు మనోహర్ పెళ్లి చేసు కొని స్వగ్రామమైన అంకుతోటపల్లెలోనే నివాసం ఉన్నారు. తల్లిదండ్రులపై 1.60 సెంట్లను కుమారుడు తన పేరిట మార్చుకున్నాడు.కొంత కాలం తర్వాత కొడుకు మనోహర్, కోడలు సరస్వతీ ఆనారోగ్యం పాలయ్యారు. తల్లిదండ్రులే తనకు చెడు చేశారని, అందుకే ఇలా అయ్యిందని కొడుకు మనోహర్ భావిం చాడు. అప్పటి నుంచి అమ్మా నాన్నలపై దాడి చేయడం ప్రారంభించాడు. కొడుతూ తిడుతూ నిత్యం నరకం చూపిం చేవాడు. కోడలి సూటిపోటి మాటలకు అత్తామామలు నలిగి పోయేవారు. దీన్ని భరించలేక గత జనవరి 2న స్థానిక పోలీసు కౌన్సిలింగ్ ఇచ్చి పంపారు. రెండు వారాల క్రితం పలమనేరు ఆర్డీవోను సంప్రదించారు. కొడుకు లాక్కున్న భూమిని ఇప్పించాలని ప్రాధేయపడ్డారు. నాయనా మాకు తిండీ తిప్పలు పెట్టాల్సిన పనిలేదు. ఎలాగోలా బతికేస్తాం. మమ్మ ల్ని కొట్టకుండా చూడండి నాయనా' అంటూ వృద్ధ దంపతులు పోలీసుల కాళ్లావేళ్లా పడ్డారు. కొడుకు, కోడలు నుంచి రక్షణ కల్పించాలని వేడుకున్నారు.ఈ మేరకు పోలీసులు గతంలో చిన్నవ రెడ్డి కొడుకు, కోడలకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించేశారు.

**పండగ పూట కాలూచేయి విరిచేశాడు**

ఉగాది పండుగ అయిన ఆదివారం మళ్లీ చిన్నపరెడ్డిపై కుమారుడు దాడికి పాల్పడ్డాడు. విక్షణా రహితంగా తన తండ్రిని చితకబాదాడు. ఆపై కాలు, విరిచేశాడు. స్థానికులు ముందుగా పుంగనూరు ఆస్పత్రికి, ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం మదనపల్లెకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమిం చడంతో అక్కడి వైద్యులు తిరుపతి రూయాకు తీసుకెళ్లాలని సూచించారు.

## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన బిఎల్ఆర్




**నాచారం మార్చి 31 (నిఘా న్యూస్)**
నాచారం ప్రధాన రహదారి మహంకాళి ఆలయం ఎదురుగా దాచేపల్లి ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం భారాస మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో పేదల ఆకలి తీర్చేందుకు అంబలి కేంద్రం వేసవికాలం మంచి పౌష్టిక కలిగివున్న ఆహారం అన్నారు . బాటసారుల ఆకలి తీర్చాలన్నా ట్రస్టు లక్ష్యం మనందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. ఏ రంగంలోనైనా సేవ చేయడం ద్వారానే సంతోషం కలుగుతుందన్నారు. తమ వంతు సామాజిక బాధ్యతగా దాచేపల్లి ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ట్రస్ట్ చైర్మన్ శరత్ బాబు మాట్లాడుతూ ప్రతిరోజు 3, 500-నాలుగు వేల మందికి 60 రోజులపాటు అంబలి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ నాగ కిషోర్ , అధ్యక్షుడు అరవింద్ ,ప్రధాన కార్యదర్శి రామ్ రాజ్, కోశాధికారి జె.నరసింహారావు ట్రస్టు ప్రతినిధులు సంతోష్ అరవింద్, హెూప్ సన్, అభిరామ్ , భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సత్కార్యాల పుణ్యఫలమే రంజాన్



**బెల్లంకొండ మార్చి 31 (నిఘా న్యూస్)**
మండల కేంద్రంలో ముస్లిమ్స్ తెల్లవారుజామున లేచి స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి రంజాన్ మాసంలోని ముస్లిమ్స్ సత్కార్యాలు పుణ్యఫలాలను ఆచరించి కఠోర నియమనిష్టలు ఎంతో పవిత్రంగా ఆచరించేటువంటి సామూహంగా ప్రార్ధనలు చేసి ఈదుల్ ఫీత్ర్ పండుగ మానవుల్లో అత్యున్నత మాన్య విలువలను పరస్పర ప్రేమను రాగాలను పెంపొందిస్తుంది. పరోపకార గుణాన్ని సహనం త్యాగం కరుణ అనుభూతి భావాలను, సమాజంలో సమానత్వం సోదర భావం సామరస్య వాతావరణాన్ని సూచిస్తుంది విశ్వ మానవ సౌభ్రాత్వాన్ని పెంపొందిస్తుంది.
తరువాత ఇమామ్ కురాన్ హదీసుల వెలుగులకు ప్రతీక ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తారు. ఒకరినొకరు భక్తిశ్రద్ధలతో నిర్వహించే రంజాన్ నెల అంటే ఇస్లాం క్యాలెండర్లో తొమ్మిదవ మాసముగా దీన్ని పరిగణంలోకి ముస్లింలు తీసుకొని నెలవంక చూసి రంజాన్ నెలలో ఆచరించడం జరుగుతుందని మత పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ పార్టీ నాయకులు పెద్దలు ముస్లిమ్స్ అందరికీ ప్రత్యేక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మున్సిపల్ పార్కులో వాకర్స్‌కు మజ్జిగ పంపిణి

**తిరుపతి మార్చి 31( నిఘా న్యూస్)**
స్థానిక మున్సిపల్ ప్రకాశం పార్క్ లో వాకర్స్ కు మజ్జిగ ప్యాకెట్లు తాత వాకర్ సభ్యులు కొత్తపల్లి మండలం ఆధ్వర్యంలో అతిథి వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సోమవారం తిరుపతి తిరుమల బైపాస్ రోడ్డు నందలి ప్రకాశం మునిసిపల్ పార్క్ నందు వాకింగ్ కు విచ్చేసే వాకర్స్ కు ప్రకాశం మునిసిపల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధాత వాకర్స్ సభ్యులు కొత్తపల్లి మునిరత్నం సహకారంతో సుమారు 200 మందికి మజ్జిగ ప్యాకెట్ ను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండివేసవిలో ఉపశమనంలో భాగంగా వాకర్స్ కు స్వచ్ఛమైన మజ్జిగను అందజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాక తిరుపతిలోని అన్ని వాకర్స్ పార్కులలో వాకర్స్ కు మజ్జిగ పంపిణి చేసేవిధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తరువాత ప్రకాశం మునిసిపల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపినాథ్ మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవ లో భాగంగా మజ్జిగ పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఒక నెలరోజులు ప్రతిరోజు మజ్జిగ అందించడానికి ధాతలు ముందుకు వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ రీజినల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్, ప్రకాశం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపినాథ్, కార్యదర్శి చంద్రకాంత్, ప్రతినిధులు కొత్తపల్లి మునిరత్నం, కొత్తపల్లి శంకరయ్య, సోనీ వెంకటేష్, మునిబాబు,కేశవులు,దేవా, నాయుడు, వెంకట్రామ చెట్టి తదితరులు పాల్గొన్నారు.



## వాలీబాల్ విజేతలకు బహుమతుల ప్రదానం

### సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్




**తాండూరు మార్చి 31 (నిఘా న్యూస్)**
బషీరాబాద్ మండల కేంద్రంలో గత నాలుగు రోజుల నుండి కొనసాగిన వాలీ బాల్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఎస్ఐ శంకర్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ యువకులు ఆటలపై శ్రద్ధ చూపాలని సూచించారు. ఆటలలో నైపుణ్యం కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు సైతం లభిస్తాయని పేర్కొన్నారు. ఆటలతో ఆరోగ్యంగా ఉంటామని స్పష్టం చేశారు.

## జడ్పీ పాఠశాలలో హైమస్ట్ లైట్ల ఏర్పాటు

**మహేశ్వరం అర్బన్ మార్చి 31(నిఘా న్యూస్)**
మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలేమూర్ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో కె.ఎల్.ఆర్ సహకారం తో రూ.4 లక్షల వ్యయంతో నిర్మంచిన రెండు హైమాస్ట్ లైట్ల ను మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణాప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు హన్మంత్ రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్ గ్రామ స్థాయి లీడర్లతో కలిపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు రాత్రి వేల అట పాటలతో పాటు చదువుకోవడానికి హైమస్ట్ లైట్లు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉంటాయన్నారు. హై మాస్ట్ లైట్లు ఏర్పాటు తో ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. హైమాస్ట్ ఏర్పాటు సహకరించిన కేఎల్ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముల ఇంద్ర రెడ్డి, గంగరి దర్శన్, ఎండి. రహీమ్, ఎండి. అఖిల్ అహ్మద్, కాషాంశెట్టి బలవంత్, గోల్కొండ సుధాకర్,గూడూరు మధుకర్ రెడ్డి,ఎడ్ల. రవీందర్, పోరెడ్డి వెంకట్ రెడ్డి,పులి వెంకటేష్ బండ నవీన్, పోలోజు ప్రవీణ్, జాపల సాయికృష్ణ,ముచర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



## తలుపులమ్మ తల్లి అవతారంలో ముత్యాలమ్మ తల్లి



**అశ్వారావుపేట మార్చి 31 (నిఘా న్యూస్)**
అశ్వారావుపేట మండల పరిధిలోని వినాయకపురంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి అమ్మవారు జాతర మహోత్సవ నేపథ్యంలో సోమవారం అమ్మవారు 5వ రోజు చివరి రోజు కావడంతో తలుపులమ్మ తల్లి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు .బంతి పూలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని అమ్మవారిని భక్తులు తమ మనోనేత్రంతో దర్శించుకుని తన్మయులయ్యారు. అమ్మవారికి ధూప దీప నైవేద్యాలను సమర్పించి మంగళహారతులు అందజేశారు.

## ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**నిజాంపేట్ మార్చ్ 31(నిఘా న్యూస్)**
మునుగేపల్లి లోనీ ఈద్గా దర్గా దగ్గర ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్ ఉల్ పితర్ ప్రపంచ శాంతిని కోరుకుంటూ పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్ అన్ని ముస్లిం పెద్దలు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి, వక్ఫ్ బోర్డు ఆస్తులపై నియంత్రణ తెచ్చుకునేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న వక్ఫ్ సవర్ణ బిల్లును వెనక్కి తీసుకోవాలని ముస్లిం కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ నవాబ్ పటేల్ వకీల్ జానీ పటేల్ మిషికిన్ పటేల్ అహ్మద్ సెట్ హాఫిజ్ మహమ్మద్ బాబా మాసూద్ పటేల్ ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి


### – రత్నాపురం నుంచి చింతూరు వరకు ర్యాలీ




**చింతూరు మార్చి 31(నిఘా న్యూస్)**
పాస్టర్ ప్రవీణ్ మృతి పై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని కోరుతూ చింతూరు మండలంలోని రత్నాపురం నుంచి చింతూరు వరకు ర్యాలీ చేపట్టి చింతూరులో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లోని పలువులు పాస్టర్లు మాట్లాడుతూ ప్రవీణ్ ది హత్యా, ప్రమాదమా నిర్ధారించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా క్రైస్తవులపై దాడులను నిలువరింప చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు, రామచంద్రపురం కూనవరం ఎటపాక మండలాల పాస్టర్ల సంఘాలు పాల్గొన్నాయి.

## సత్య ప్రవర్తనకు భక్తి భావానికి పత్రీక రంజాన్

### – చంద్రగిరి ఈద్గాలో రంజాన్ వేడుకలు



**చంద్రగిరి మార్చి 31(నిఘా న్యూస్)**
సత్యవర్తనకు,భక్తి భావానికి రంజాన్ పత్రీక అని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నరు. చంద్రగిరి ఈద్గా మైదానంలో సోమవారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పులివర్తి వినీల్ ముస్లిం సోదరులతో కలిసి నమాజ్‌లో ప్రర్థనలో పాల్గొన్నారు. ఈద్-ఉల్-ఫితర్, సందర్భంగా పులివర్తి వినీల్ ముస్లీం సోదరి, సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వినీల్ మాట్లాడుతూ 30 రోజుల పాటు నియమ నిష్టలతో అల్లాను ప్రార్థించే ముస్లిం సోదరుల రంజాన్ దీక్ష గొప్పదన్నారు. మన ఎమ్మెల్యే పులివర్తి నాని పై దాడి జరిగినప్పటికీ,ప్రజల ఆశీర్వాదంతో ఆయన ప్రాణాలతో బయట పడ్డారని వినీల్ అన్నరు. ముస్లిం సోదరులు అందించే ఆశీర్వాదం తమ కుటుంబానికి ఎంతో విలువైనదని చెప్పారు. అందరి ఆశీర్వాద బలంతో ఎమ్మెల్యేగా పులివర్తి నాని గెలవగలిగారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. మునిరత్నం రాయల్, సక్కూరి ధనుంజయ రెడ్డి మత పెద్దలు పాల్గొన్నారు.

## నూతన ఎలక్ట్రానిక్స్ షోరూంను లక్ష్మారెడ్డి ప్రారంభించారు



**మహేశ్వరం అర్బన్ మార్చి 31(నిఘా న్యూస్)**
మహేశ్వరం మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రఘుపతి కి సంబంధించిన నూతన ఎలక్ట్రానిక్స్ షోరూంను కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచన్న గారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దీప భాస్కర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ లో రంజాన్ వేడుకలు



**తాండూరు మార్చి 31 (నిఘా న్యూస్)**
బషీరాబాద్ మండల కేంద్రంలో రంజాన్ పండుగ పర్వదినంను పురస్కరించుకుని ముస్లిం సోదరులు నెలరోజులపాటు ఉపవాస దీక్షలు పూర్తి చేసుకుని, రంజాన్ పర్వదినం రోజున మండల కేంద్రంలోని మస్జిద్ తో పాటు ఇద్గహ చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ఎం నారాయణ రావు మహారాజ్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, రోహిత్ మహారాజ్ కు, తదితర రాజకీయ నాయకులకు, గ్రామ పెద్దలకు, తోటి వారికి కలిసి ఒకరికి ఒకరు రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలింగనం చేసుకున్నారు. ముస్లిం సోదరులతో చిన్నారులతో గ్రామం అంతా సందడిగా మారింది.

## రంజాన్ శుభాకాంక్షలుతెలిపిన ట్రస్మా



**భువనగిరి మార్చి 31(నిఘా న్యూస్)**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో రంజాన్ సందర్భముగ సోమవారంతన చిన్ననాటి మిత్రుడు టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మహమ్మద్ ఖదీర్ కు ట్రస్మా జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేశం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ మాసపు ఉపవాస దీక్షలకు, ప్రార్ధనలకు చివరి అంకమైన "ఈద్- ఉల్- ఫితర్ " సోదరభావం, సమానత్వం, సమైక్యతా స్ఫూర్తిని నింపాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మచ్చ కృష్ణ, గౌడ్ ,బీసీ వెల్ఫేర్ సునీల్ కుమార్, సాహిద్, తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకిలో వ్యవసాయ బిఎస్సి కళాశాల మంజూరు




**గన్నేరువరం మార్చి 31(నిఘా న్యూస్)**
బెజ్జంకిలో వ్యవసాయ బిఎస్సి కళాశాలను మంజూరు చేసినందుకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి స్థానిక శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణకి గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.

## పెబ్బేరు నూతన ఎస్ఐగా యుగేందర్ రెడ్డి



**పెబ్బేరు మార్చి31 (నిఘా న్యూస్)**
పెబ్బేరు నూతన ఎస్ఐగా యుగేందర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు వనపర్తి జిల్లా పెద్దమందడి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ బదిలీపై పెబ్బేరు పోలిస్ స్టేషన్ కు రావడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ పెబ్బేరు మండల ప్రజలకు అందుబాటులో ఉంటూప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమన్వయం అందిస్తూ,సమస్యలు పరిష్కరిస్తూ,శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని అలాగే మండల ప్రజలంతా సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని నూతన ఎస్ఐ యుగేందర్ రెడ్డి తెలిపారు. శాంతి భద్రతలు పరీక్షించడానికి కృషి చేస్తానని,అలాగే ప్రజా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని,అత్యవసర సమయంలో ప్రజలు పోలీసులను సంప్రదించాలని కోరారు.

## ధర్మారంలో రంజాన్ వేడుకలు



**ధర్మపురి మార్చి 31(నిఘా న్యూస్)**
ధర్మారం మండలంలో పవిత్ర రంజాన్ పండుగ వేడుకలు ముస్లిం మత పెద్దలు నిర్వహించారు. మండల కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు రంజాన్ పండుగ ప్రార్థనలు,నమాజ్ చేసి పండగ జరుపుకున్నారు. మత గురువు ముఫ్తీ అబ్దుల్ ఆసి%శీ% ఖురాన్ బోధిస్తూ ముస్లిం సోదరులు సామూహిక నమాజ్ చేసినారు. మత సామరస్యానికి ప్రతి కాగా అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినారు. ముస్లిం సోదరులు ఒకరికొకరు అలింగణం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఎండి బాబా, సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఎండి బాబా,గౌరవ అధ్యక్షులు ఎండి గౌస్, ప్రధాన కార్యదర్శి ఎండి మేరాజ్,కోశాధికారి ఎండి యూనుస్,ఎండి హుస్సేన్ అబ్దుల్ ముజాహిద్,ఎండి సలాం,మండల్ కో ఆప్షన్ ఎండి రఫీ,హాఫిజ్,మిస్బా , అవేజ్,షోయాబి మతీన్, మండల మైనార్టీ అధ్యక్షులు అష్రఫ్ అలీ మజీద్ ఇమామ్ జాఫర్ ఆలం,ఎండి షఫీ,మత పెద్దలు యువకులు,పిల్లలు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకలో పాల్గొన్న కౌడే మహేష్ కురుమ



**మేడ్చల్ మార్చి 31(నిఘా న్యూస్)**
మేడ్చల్ పట్టణంలోని రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద,మసీద్ ల వద్ద ప్రార్థనలు జరిగాయి. మున్సిపాలిటీ పరిధిలోని ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా వద్దకు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తదితర మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ శ్రేణులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలైబలై చేసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ ముస్లింలు పవిత్ర రంజాన్ మాసమంతా ముస్లిం సోదర,సోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో కఠోర దీక్షలు చేసి,చివర రోజైన నేడు రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారన్నారు.మత సామరస్యానికి,భక్తి భావానికి ప్రతీకైన రంజాన్ మనలో క్రమశిక్షణ,దాతృత్వం,సోదర భావాన్ని పెంపొందించి కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ,రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని.అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మైనారిటీ నాయకులు మహమ్మద్ సయ్యద్ లాయక్ ఆలీ,పాషా,షేక్ ఇబ్రహీం,సయ్యద్ అఖిల్,మహమ్మద్ షాకీర్,జావీద్,రంజు,ఆమీర్,సల్మాన్,సమీర్,అర్శద్,గోరు,అన్ను,అఫిజ్ ముస్లిం నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## కీసర గుట్టలోఆర్య వైశ్యుల నిత్యాన్నదానం

**365 రోజులు నిత్య అన్నదానం ఏర్పాటు : బెలిదే రమేష్ గుప్తా**



**కీసర మార్చి 31 (నిఘా న్యూస్)**
దేశంలో ఉన్నటువంటి పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కీసర గుట్టలో ఆర్య వైశ్య వాసవి నిత్య అన్నదానం నిరంతరం కొనసాగుతుందనిబెలిదే రమేష్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అతి పురాతన మైన పుణ్య క్షేత్రమైన కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో నిత్యం అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని ఆయన తెలిపారు. కీసరగుట్ట మహాశివరాత్రి సందర్భంగా కాక ఇతర దినములలో సంవత్సరంలో 365 రోజులు ఇక్కడ నిత్యం అన్నదానం కార్యక్రమం కొనసాగుతుందని ఇక్కడకు వచ్చిన భక్తులు నిత్యం భోజనం సౌకర్యం పొందుతున్నారని ఆయన తెలిపారు. ఈ పుణ్యక్షేత్రంలో గత కొన్ని యేండ్ల నుంచి ఆర్యవైశ్య వాసవి నిత్య అన్నదాన కార్యక్రమం అందరి సహకారంతో కొనసాగుతుందని ఆయన తెలిపారు. కీసర గుట్టకు వచ్చిన భక్తులు ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదన్న మంచి సదుద్దేశంతో ఈ అన్నదాన సత్రం నుంచి నిత్యము వచ్చే భక్తులకు భోజన సౌకర్యం కలదని, కీసర గుట్టకు వచ్చే భక్తులు పెద్ద సంఖ్యలో ఉన్నట్లయితే మాకు సమాచారం ఇచ్చినట్లయితే వారికి భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

## కుటుంబ సభ్యులతో కలిసి రంజాన్ పండుగ



**ఉప్పల్ మార్చి 31 (నిఘా న్యూస్)**
రంజాన్ పండగ సందర్భంగా హబ్సిగూడ రామంతాపూర్ ,ఉప్పల్ డివిజన్ లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తౌఫిక్ ,జావీద్ ,పీరంభి ,అసిఫ్ ఇంటికి స్థానిక నాయకులతో కలిసి వెళ్లి, వారి కుటుంబ సభ్యులతో కలిసి రంజాన్ పండుగను ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**చిలుకానగర్ మార్చి 31(నిఘా న్యూస్)**
రంజాన్ పండుగను పురస్కరించుకొని సోమవారం చిల్కానగర్ ఈద్గాలో జరిగిన ప్రత్యేక నమాజ్ లో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# కురుమల సభ్యత్వ నమోదు ప్రారంభం

**సభ్యత్వ నమోదును ప్రారంభించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గొరిగె రమేష్**

**ఏప్రిల్ 3న దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను జయప్రదం చేయండి**





**ఉప్పల్ మార్చి 31(నిఘా న్యూస్)**
ఉప్పల్ జోన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో కురుమ సంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు గొరిగే రమేష్ కురుమ సోమవారం పెద్ద ఎత్తున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కురుమ సంఘం ఎన్నికలలో అందరూ ఐక్యంగా ఉండి రాష్ట్ర ఎన్నికలలో పాల్గొనుటకు కురుమ కులజులందరూ సంఘ సభ్యత్వం పెద్ద ఎత్తున చేయించాలని, మన ఐక్యతను చాటాలని గొరిగే రమేష్ పిలుపు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి , న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ మాట్లాడుతూ కురుమలు అందరూ ఐక్యంగా ఉండి రాజ్యాధికారం కోసం కృషి చేయాలని కోరారు అంతా ఐక్యంగా ఉండి కురుమ సంఘం సభ్యత్వంలో పాల్గొని రాబోయే డివిజన్ ఎన్నికలలో సభ్యత్వం తీసుకొని ఎన్నికలలో పాల్గొని జోన్,జిల్లా ,రాష్ట్ర స్థాయి ఎన్నికలలో పోటీ చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఉప్పల్ జోన్ అధ్యక్షులు రేవు కృష్ణయ్య కురుమ ఉప్పల్ జోన్ లోని 10 డివిజన్లో గల అధ్యక్ష కార్యదర్శులకు సంఘ సభ్యత్వ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జోన్ లో కులజుల సభ్యత్వం చేయించి మన సత్తా చాటాలని కోరారు. ఎన్నికల అధికారి డాక్టర్ కంకల ఏలేందర్ కురుమ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకొని డివిజన్ ఎన్నికలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు అధ్యక్షులు ,ఉపాధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శి ,సంయుక్త కార్యదర్శి, సహాయ కార్యదర్శి ,కోశాధికారి సభ్యుల ఎన్నికలలో పోటీ చేసి నామినేషన్ వేయాలని కోరారు. నామినేషన్ వేసిన తర్వాత సభ్యులందరూ సహకరించి కుల ఐక్యత చాటీ మన అందరం ఒకే కుటుంబ సభ్యులం కాబట్టి మన అందరం ఏకాభిప్రాయానికి వచ్చి ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని కోరారు.ఏప్రిల్ 3 వ తేదీ



రవీంద్రభారతిలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న దొడ్డి కొమురయ్య కురుమ 98వ జయంతి మహోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఉప్పల్ జోన్ లోని కురుమ కులజులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.గొరిగే బక్కయ్య కురుమ జ్ఞాపకార్థం రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి, న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ ,కురుమ విద్యార్థుల శిక్షణ కోసం ఉప్పల్ కురుమ సంఘానికి డెల్ కంప్యూటర్ ను బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ జోన్ ఉపాధ్యక్షులు బెల్లం గట్టయ్య కురుమ, గొరిగేపెద్ద మల్లేష్ కురుమ, ప్రధాన కార్యదర్శి చౌదర్పల్లి పర్వతాలు కురుమ, గోపు సదానంద్ కురుమ, కొల్లు బాలరాజు కురుమ,సంయుక్త కార్యదర్శి కొంద్ర హనుమంతు కురుమ,ఉప్పల్ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ ,వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ, సలహాదారులు గొరిగే ఐలయ్య కురుమ వెలుగు గుట్ట దేవాలయ చైర్మన్ జన్ని రఘు కురుమ, మహిళా అధ్యక్షురాలు బండారి మంజుల కురుమ జనరల్ సెక్రటరీ ఎర్ర శ్రీనివాస్ కురుమ, మోటే నరసింహా కురుమ సాగ పెంటయ్య కురుమ, రావుల జంగయ్య కురుమ బాలం బిక్షపతి కురుమ శీతాల వీరస్వామి కురుమ బొడ్డు నాగమల్లయ్య కురుమా నోముల మైసయ్య కురుమ, డాక్టర్ కమలాకర్ కురుమ డాక్టర్ బర్ల మహేందర్ కురుమ జోన్ యూత్ ప్రెసిడెంట్ భూమండ్ల శ్రీశైలం కురుమ.ప్రచార కార్యదర్శి కర్రే శ్రీనివాస్ కురుమ యూత్ మాజీ అధ్యక్షులు గొరిగే ఐలేష్ కురుమ కోరే నాగేష్ కురుమ. మేకల జ్ఞానేశ్వర్ కురుమ కోశిక సత్యనారాయణ కురుమ కంచర్ల పరుశురాం కురుమ చిందాల శ్రీశైలం కురుమ బట్కిరి చంద్రశేఖర్ బర్ల బాల్ రాజ్ కురుమ, అడ్వకేట్ గొరిగే దేవేందర్ కురుమ అడ్వకేట్ బచ్చ

## శ్యామల్ నాయక్‌కు ఉగాది పురస్కారం

**ములుగు మార్చి 31 (నిఘా న్యూస్)**
తెలుగు సంవత్సరాది పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం భాషా సాంస్కృతిక శాఖ, దేవాలయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విశ్వా వసు నామ ఉగాది పురస్కార అవార్డు వేడుకలను హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, మ్యూజిక్ డైరెక్టర్ గంటాడి కృష్ణ ఆధ్వర్యంలో జరగగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సి ఎస్ శాంత కుమారి హాజరైనారు. ఈ కార్యక్రమం వేద పండితులు పారాయణం చేస్తుండగా ములుగు జిల్లాకు చెందిన రంగస్థల కళాకారుడు పోరిక శ్యామల్ నాయక్ ప్రార్థన గీతాలు, భగవద్గీత ను ఆలపించారు. అనంతరం ఆయనకు డైరెక్టర్ హరికృష్ణ 2025 ఉగాది పుష్కరాల అవార్డును అందించి శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈయనతోపాటు 32 జిల్లాల కళాకారులను సన్మానించారు. కాగా శ్యామల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాల కళాకారులను సత్కరించడంలోను ములుగు జిల్లాలో తన పేరు ఉండడం సంతోషకరమని,ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## స్నేహ రత్న అవార్డులను ప్రధానం చేసిన పూర్వ విద్యార్థులు

**రామంతపూర్, మార్చి 31 (నిఘా న్యూస్)**
సామాజిక రంగంలో చురుగ్గా పనిచేసిన, ప్రజలకు మంచి సేవ చేసిన పూర్వ విద్యార్థుల కోసం రామంతపూర్ ఆనంద్ జ్యోతి పూర్వ విద్యార్థుల బృందం స్నేహ రత్న అవార్డులను ప్రదానం చేసింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీనివాసపురం కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈ అవార్డులకు 19 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి ప్రదీప్ నాయక్, హబ్సిగూడ కార్పొరేటర్ చేతన, రామంతపూర్ కార్పోరేటర్ బండారు శ్రీవాణి, ఆనంద్ జ్యోతి పాఠశాల ప్రతినిధి కనిగిరి ప్రసాద్ పాల్గొని ఉపాధ్యాయుల పూర్వ విద్యార్థుల అవార్డుల కమిటీ విజయ్ కుమార్, నవీన్, మూర్తి, కుమార్ లకు అవార్డులను




ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలోశ్రీనివాసపురం సంక్షేమ సంఘం

# సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను విడుదల చేయాలి

**డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్**

**వరంగల్ మార్చి 31 (నిఘా న్యూస్)**
అక్రంగా అరెస్టు చేసిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం నాడు హనుమకొండలో చుంచు రాజేందర్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలనే ప్రయత్నాన్ని అడ్డుకుంటున్న విద్యార్థులను బలవంతంగా అరెస్టు చేయడం దుర్మార్గ చర్యని అన్నారు. 400 ఎకరాల పర్యావణం అడవికి



సంబంధించిన ఆనవాళ్లు లేకుండా చేయడానికి జెసిబి లను బుల్డోజర్ లను తీసుకురావడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల నుండి ప్రభుత్వము వెనుకకు తగ్గేవరకు విద్యార్థులు చేస్తున్న పోరాటానికి ప్రజాస్వామ్యవాదులు మేధావులు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ప్రకటించాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ విజ్ఞప్తి చేశారు.

## హోమియోపతి ఆసుపత్రి డా. శ్రీదేవి పదవీ విరమణ

**శ్రీదేవి దంపతులను సత్కరించిన డా. లింగరాజు**



**రామంతపూర్ మార్చి 31( నిఘా న్యూస్)**
రామంతాపూర్ ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రి రీసెర్చ్ కేంద్రం ఇంచార్జ్ డాక్టర్ వి. శ్రీదేవి పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయుష్ అదనపు డైరెక్టర్ లింగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీదేవి దంపతులను ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమములో హోమియో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయ, ఫార్మసీ ఇంచార్జీ డాక్టర్ రాంచందర్, తెలంగాణ హోమియో వైద్యుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పార్థసారథి, హోమియోపతి కళాశాల ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారికంగా దొడ్డి కొమురయ్య జయంతి

**కరీంనగర్ మార్చ్ 31 (నిఘా న్యూస్**
దొడ్డి కొమురయ్య జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహి స్తుందని ఈ కార్యక్రమా నికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కడారి ఐలన్న విజ్ఞప్తి చేశారు. గొర్రెల మేకల పెంపకందారుల అభివృద్ధి సంఘం రాష్ట్ర కన్వీనర్ కడారి అయిలన్న కురుమ కరీంనగర్ లో మీడియాతో మాట్లాడుచూ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దొడ్డి కొమురయ్య కురుమ 98వ జయంతి ఉత్సవాలు జరుపడం హర్షించదగ్గ విషయమన్నారు. హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా, అధికారికంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి కుల, మతాలకు అతీతంగా అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు. ఎఫ్రిల్ 3, 1927లో ప్రస్తుత జనగామ జిల్లా కడివెండి గ్రామంలో నిరుపేద గొర్రెల కాపరి కుటుంబంలో జన్మించి, గొర్రెల కాపరిగా తన జీవనాన్ని కొనసాగిస్తూ వారి అన్నదమ్ములు దొడ్డి మల్లయ్య, దొడ్డి ఆగయ్య కూడా పోరాటంలో వీర మరణం పొందినారన్నారు.




## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**మౌలాలి మార్చి 31 (నిఘా న్యూస్)**
రంజాన్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కైలాసగిరి నివాసి నిసార్ అహ్మద్ గోరి ఇంటికి స్థానిక నాయకులతో కలిసి వెళ్లి, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి, రంజాన్ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బుచ్చిరెడ్డి, హరినాథ్ రెడ్డి, నవీన్ గౌడ్, భూపాల్ గౌడ్, అమరేందర్ రెడ్డి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ, ఎస్సి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గరికపాటి



**సికింద్రాబాద్ మార్చి 31 (నిఘా న్యూస్)**
సికింద్రాబాద్ నియోజకవర్గంలో సోమవారం ఎస్టి ఎస్సి ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి .చంద్రశేఖర రావును ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎస్టి ఎస్సి లకు సంక్షేమ కోసం వారి అభివృద్ధి కోసం నిస్వార్థంగా పాటుపడతానని ఆయన అన్నారు. బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలా కోసం చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా గడ్డం ప్రసాద్, ఏఎస్ చలపతి గిరి, అంబాల రాజేశ్వరరావు, జివి కృష్ణ, లలిత, గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా ఏఎస్ భాస్కర్ గిరి, సురేందర్ (చిన్న) కార్యదర్శులుగా ఏఎస్ సుధాకర్, ధనుష్, దిలీప్ కుమార్, శివప్రసాద్, లక్ష్మి, కోశాధికారిగా పోచారం శ్రీనివాస్, వెంకటేష్, సాయినాథ్, రవికాంత్ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# జల్పల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు



**పహాడీషరీఫ్ మార్చి 31(నిఘా న్యూస్)**
జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నెల రోజుల ఉపవాస దీక్షలు ముగియడంతో ముస్లింలు ఉదయాన్నే అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు అలైబలై తీసుకొని రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పహాడీషరీఫ్, జల్పల్లి వాదే ముస్తఫా ముస్లింలతో పాటు నాయకులు కైసర్ బామ్, షర్ఫుద్దీన్ హామెద్, షేక్ అఫ్జల్, షేక్ జహంగీర్, అబ్దుల్ రవూఫ్, మన్సూర్ అలీ, అహ్మద్ కసాది, దస్తగిరి, సయ్యద్ ఫిరోజ్, హసన్ షా, ఇద్రిష్, అబ్బాస్, తదితరులు పాల్గొని వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. , ఈద్గాల వద్ద పెద్ద సంఖ్యలో పాల్గొని పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక పోలీసు బలగాలను మొహరించారు. డీసీపీ సునీతా రెడ్డి, అడిషనల్ డీజీపీ సత్యనారాయణ, మహేశ్వరం జోన్ ఎసిపి లక్ష్మీ కాంత్ రెడ్డి, పహాడీషరీఫ్, బాలాపూర్ ఇన్స్పెక్టర్లు గురువారెడ్డి , సుధాకర్ పోలీస్ బందోబస్తును పర్యవేక్షించారు.

## ఆర్యవైశ్య జర్నలిస్టులకు సన్మానం



**బాలాపూర్ మార్చ్ 31 (నిఘా న్యూస్)**
సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని వైశ్య వికాస వేదిక అధ్యక్షులు లయన్ కాచం సత్యనారాయణ గుప్త అన్నారు. ఆదివారం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా కొత్తపేటలోని శ్వేతా కన్వెన్షన్ హాల్లో చైతన్యపురి ఆర్యవైశ్య సంఘం, వైశ్య వికాస వేదిక సంయుక్తాధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమాజంలో వివిధ రంగాలలో సేవలందిస్తున్న ఆర్యవైశ్యలతో పాటు ఆర్యవైశ్య జర్నలిస్టులకు శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులకు మంచి గుర్తింపు ఉందని వారు ఎలాంటి లాభాపేక్ష లేకుండా సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుంటారని, తాను కూడా జర్నలిజం వృత్తిలో ఉన్నానని దానిలో ఉన్న ఒడిదుడుకులు తనకు తెలుసుననీ, వారి ఆర్థికంగా ఎదగాలని, ప్రభుత్వం వారికి ప్రోత్సాహం అందించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ పోలీసు అధికారి పోలా విజయకుమార్ మాట్లాడుతూ జర్నలిజం లో వైశ్యులు నైతిక విలువలు పాటిస్తూ వారి వృత్తి ధర్మంలో రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి కార్పొరేటర్ రంగా నరసింహా గుప్త, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## మసీదు దగ్గర పవిత్ర రంజాన్ పండుగ



**బాలాపూర్ మార్చ్ 31 (నిఘా న్యూస్)**
మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ పాశ్ కాలనీ మసీదు దగ్గర పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జరిగిన ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలలో మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ పాల్గొని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మహ్మద్ ఆలీ, గుంషావళి, పాషా, మొహిద్ , మెట్రో వాటర్ మెన్ భీమరాజు బిక్షపతి , ముస్లిం చిన్నారులు పాల్గొన్నారు.

## అంబర్ పేటలో రంజాన్ వేడుకలు



**అంబర్ పేట మార్చ్ 31(నిఘా న్యూస్)**
త్యాగానికి ప్రతీక రంజాన్ పండుగ అని అంబర్ పేట కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్ లోని ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ అడిషనల్ డిసిపి నరసయ్య, అంబర్ పేట ఇన్స్పెక్టర్ అశోక్, సీనియర్ నాయకుడు కె. దుర్గ ప్రసాద్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పులి జగన్, ఫరీదుద్దీన్, పద్మావతీ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జాఫర్, షన్, అజార్, యూసుఫ్, రఫిక్, ఎంఐఎం పార్టీ నాయకులు సమీవుల్లా, మోసిన్, మన్నన్ తదితరులు పాల్గొన్నారు.

## డెంటల్ ఆసుపత్రిని ప్రారంభించిన కార్పొరేటర్




**ఉప్పల్ మార్చి 31 (నిఘా న్యూస్)**
ఉప్పల్ డివిజన్ పద్మావతి కాలనీలో సోమవారం ఆల్ఫా డెంటల్ హాస్పిటల్ ని ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ సింధుజ ప్రదీప్ కి శుభాకాంక్షలు తెలిపారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోదుగు మోహన్ రెడ్డి ,పద్మావతి కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , భాస్కర్ రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి, పూజారి హనుమంత్ ,నరసింహారెడ్డి,సుబ్బారెడ్డి,ప్రవీణ్, మల్లేష్, అభిషేక్ రెడ్డి,మా శెట్టి రాఘవేంద్ర, మంద సుమన్ రెడ్డి, హరి,ప్రశాంత్ రెడ్డి, పాల్గొన్నారు.

## రిలయన్స్ కాలనీలో కనీస సదుపాయాలు కల్పించాలి



**జల్పల్లి మార్చి 31(నిఘా న్యూస్)**
జల్పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీరామ కాలనీలోని రిలయన్స్ కాలనీ, బృందావన్ కాలనీలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని బిజెపి నాయకుడు షేర్ సింగ్ యోగి అన్నారు. షేర్ సింగ్ యోగి ఆధ్వర్యంలో రిలయన్స్ బృందావన్ కాలనీ వాసులు మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసి కమిషనర్ వెంకట్రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, అంతర్గత డ్రైనేజీ లేకపోవడంతో మురుగు నీరు నిరంతరం రోడ్డుపై పారుతుందని తెలిపారు. గత 3 సంవత్సరాల నుంచి మురుగు వాసనతో, దోమలతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాలనీలలో 100 శాతం ఇంటి పన్నులు కట్టాలన్నారు. రెండు నెలలో కాలనీ వాసులకు మౌలిక వసతులు కల్పిస్తానని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారు.

# ఇల్లందులో ఘనంగా రంజాన్ వేడుకలు

– ఈద్గా ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య





**ఇల్లందు మార్చి 31 (నిఘా న్యూస్)**
పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఇల్లందు పట్టణంలోని పలు ఈద్గాలను సందర్శించి రంజాన్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల రోజులు ఎంతో నిష్టతో ఉపవాసాలు ఉండి పవిత్రంగా జరుపుకునే ఈద్ అని అన్నారు. ప్రపంచ శాంతిని కోరుకుంటూ పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్ అని. భిన్న మతాలు విభిన్న కులాల సమ్మేళనమే భారతదేశ మని. అందరూ కలిసి ఉంటేనే సమాజంలో శాంతి నెలకొని దేశం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. పండగలన్నీ కుల మతాల కతీతంగా జరుపుకుంటూ ఐక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మడుగు సాంబమూర్తి, ఎస్ కే జానీ, సుదర్శన్ కోరి, రవి నాయక్, పోషం వెంకటేశ్వర్లు, మైముద్, కొండూరు చిన్ని, శ్రీనివాస్ గౌడ్, సాంబ మహేష్, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

### బిజెపి సీనియర్ నాయకులు జగన్ గౌడ్



**మేడ్చల్ మార్చి 31(నిఘా న్యూస్)**
మేడ్చల్ మండలం ఎల్లంపేట్ లో రంజాన్ పండుగ సందర్భంగా అతి పురాతన మైన ఈద్గా వద్ద ఉపవాస దీక్ష ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గౌరారం జగన్ గౌడ్ పాల్గొని ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మన్మద్ రావు, మత పెద్దలు మహమ్మద్ కదీర్, వక్త అబ్దుల్ సలామ్, సలీమ్, మజీద్, సద్దుల ఇబ్రహీం, ముక్తార్,సాజిత్, ఇమ్రాన్, సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరులో ఘనంగా రంజాన్ వేడుకలు



**పెబ్బేరు మార్చి31 (నిఘా న్యూస్)**
ముస్లిం సోదరుల పవిత్ర పండుగైన రంజాన్‌ను వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. 30 రోజుల పాటు నిష్టనియమాలతో ఉపవాస దీక్షలను నిర్వహించిన అనంతరం సోమవారం షీర్‌కుర్మాలతో దీక్షను విడిచారు. అనంతరం చిన్న పెద్దలంతా కొత్త బట్టలను ధరించి నమాజ్ కోసం మజీద్‌లకు వెళ్లారు. దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కులాలకు అతీతంగా ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇట్టి కార్యక్రమాలకు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,వెంకటేష్ సాగర్, రంజిత్ కుమార్,నరేందర్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడిగా దామోదర్ నాయుడు



**అంబర్ పేట మార్చ్ 31(నిఘా న్యూస్)**
హైదరాబాద్ సెంట్రల్ జిల్లా భారతీయ జనతా పార్టీ కౌన్సిల్ సభ్యుడిగా గోల్నాక డివిజన్ కు చెందిన వై. దామోదర్ నాయుడు నియ మితులయ్యారు. ఈ మేరకు సెంట్రల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దామోదర్ నాయుడు మాట్లాడుతూ సెంట్రల్ జిల్లా పరిధిలో పార్టీని మరింతగా బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో కౌన్సిల్ సభ్యుడిగా నియమించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ ను పరామర్శించిన మల్లారెడ్డి



**మేడ్చల్ మార్చి 31(నిఘా న్యూస్)**
ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ ను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే పరమార్శించారు. సోమవారం 4వ వార్డులోని తుడుం గణేష్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే మల్లారెడ్డి తుడుం గణేష్ ను పరమార్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, మాజీ కోఆప్షన్ నవీన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందీప్ గౌడ్, శంకర్, మోహన్ రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు శ్రీనాథ్, అరవింద్, యువ నాయకులు రఘు, సాయి, కమల్, వెంకటేష్, పవన్ కుమార్, నరేష్, జీవరత్నం, సోను, ప్రవీణ్, అంజన్ తదితరులు పాల్గొన్నారు.



ఉగాది పండుగ సందర్భంగా హిమాయత్ నగర్ చంద్రానగర్ బస్తీకి చెందిన బిజెందర్ అండ్ టీం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు ట్రోఫీని అందజేసిన డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్.
హిమాయత్ నగర్ మార్చ్ 31(నిఘా న్యూస్)

# వై.వి సుబ్బారెడ్డికి పలువురి పరామర్శ

## మాతృమూర్తి పిచ్చమ్మకు నివాళులు



**కోరుకొండ మార్చి 31 (నిఘా న్యూస్)**
మాజీ వైసీపీ రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తి ఇటీవల కాలంలో మృతి చెందిన నేపథ్యంలో సోమవారం ఒంగోలులో తూర్పుగోదావరి జిల్లా కు సంబంధించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.సోమవారం మాతృమూర్తి పిచ్చమ్మ, పెద్ద కార్యం కార్యక్రమంలో భాగంగా చిత్రపటం వద్ద పూలమాలలు వేసి వైసిపి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కురసాల కన్నబాబు,చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, తానేటి వనిత,మాజీ ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా తలారి వెంకట్రావు,శ్రీనివాస నాయుడు, ధనలక్ష్మి, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మేడపాటి షర్మిలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కందిపాడులో రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాలు

## - కోర్ కమిటీ అధ్యక్షుడు వెన్న సీతారాం రెడ్డి



**బెల్లంకొండ మార్చి 31 (నిఘా న్యూస్)**
మండలంలోని కందిపాడు గ్రామంలో ఉగాది పర్వదినమన పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఎడ్ల పందాలను మండల కోర్ కమిటీ అధ్యక్షుడు వెన్న సీతారాం రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందిపాడు గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి రాష్ట్రస్థాయి ఎడ్ల పందాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రథమ బహుమతి 25,116 లు రెండో బహుమతి 20,116లు మూడో బహుమతి 15,116, నాలుగవ బహుమతి 12, 116, ఐదవ బహుమతి 10,116, ఆరవ బహుమతి 8,116లు నిర్ణయించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు ,పార్లమెంట్ మెంబర్ ఓర్చు ఆనంద్, ఎస్సై డి.ప్రవీణ్ పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు పిల్లలతో వివాహిత అదృశ్యం

**మేడిపల్లి మార్చి 31 (నిఘా న్యూస్)**
వివాహిత అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శగ్గడి రాముడు (40) గత సంవత్సరం ముష్టిపాది గ్రామం, కోటపల్లి మండలం నాగర్ కర్నూల్ జిల్లా నుండి బోడుప్పల్ కి తన ఇద్దరు కుమారులు, ఒక కుమార్తెతో వలస వచ్చి నివాసం ఉంటున్నాడు. ఈనెల 23న తను ఎప్పటిలానే ఉదయం 8 గంటలకు పనికి వెళ్లి తిరిగి ఇంటికి రాగా తన భార్య శివలీల (25) తన ముగ్గురు పిల్లలు కనిపించక పోవడంతో వెంటనే తెలిసిన వాళ్లందరికీ ఫోన్ చేయగా ఎటువంటి సమాచారం తెలవక పోవడంతో మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. వెంటనే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ గోవింద రెడ్డి తెలిపారు.



# మీరాలం ఈద్గా వద్ద బందోబస్తును పర్యవేక్షించిన సిపి



హైదరాబాద్ మార్చ్ 31(నిఘా న్యూస్) రంజాన్ పండగ (ఈద్ ఉల్ ఫితర్) సందర్భంగా మీరాలం ఈద్గా వద్ద ఏర్పాటుచేసిన పోలీసు బందోబస్తును హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సిటీ పోలీసుల తరపున ఆయన చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేసి ముస్లిం సోదరులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిపి మాట్లాడుతూ అందరు సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసం ఎలాంటి ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసిందని,ముస్లిం సోదరులకు షాపింగ్ కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రంజాన్ మాసంలో ప్రార్థనల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీపీ విక్రం సింగ్ మాన్, జాయింట్ సిపి ట్రాఫిక్ జోయల్ డెవిస్, సౌత్ జోన్ డిసిపి స్నేహా మెహ్రా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తైవాన్‌లో తెలుగమ్మాయికి గోల్డ్ మెడల్స్

## సీఎం చంద్రబాబు ప్రశంసలు



**విశాఖపట్నం మార్చి 31 (నిఘా న్యూస్)**
విశాఖకు చెందిన దొంతార గ్రీష్మ తైవాన్ లో జరుగుతున్న ఆర్టిస్టి క్ రోలర్ స్కేటింగ్ లో భారత్ తరపున పోటీల్లో పాల్గొని ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నారు. మూడు విభాగాల్లో బంగారు పథకాలు సాధించారు. దీంతో గ్రీష్మపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. తైవాన్ లో తెలుగు అమ్మాయి పథకాలు సాధించడం రాష్ట్రానికి గర్వకారణం భవిష్యత్తులో మరిన్ని విజయాలతో రాష్ట్రానికి దేశానికి గ్రీష్మ మంచి పేరు తీసుకు వస్తుందని ఆకాంక్షిస్తున్న అని సోమవారం చంద్రబాబు ట్వీట్ చేశారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటే...

## ప్రభుత్వ భూములు అమ్మడమేనా..?

## ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీల దెబ్బలు, కేసులతో బెదిరింపు

## విద్యార్థులు రాకుండా గేట్లకు తాళాలు -పహారా కాస్తున్న వేలాది పోలీసులు





**శేరిలింగంపల్లి మార్చి 31 (నిఘా న్యూస్)**
ఇందిరమ్మ రాజ్యం అంటే బుల్డోజర్లతో దాడి చేయడమేనని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి టీచింగ్ నాన్ టీచింగ్ ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. గత కొద్దిరోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వేలం వేసే ప్రక్రియను వేగవంతం చేసింది దీనికి నిరసనగా హైదరాబాద్ సెంట్రల్ సిటీ విద్యార్థులు వేలాదిగా తమ నిరసనను తెలిపేందుకు అనునిత్యం కృషి చేస్తున్నారు. గడచిన గత నాలుగు రోజుల నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పోలీస్ యంత్రాంగం విద్యార్థులపై అమానుషంగా ప్రవర్తిస్తుంది. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతున్నాను విద్యార్థులను శారీరకంగా మానసికంగా ఇబ్బందుల గురిచేస్తూ సహనాన్ని కోల్పోయిన పోలీసులు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. ఒకవైపు విద్యార్థులు నిరసన తెలుపుతూ ఉంటే అసలు విద్యార్థులు నిరసన తెలుపకుండా వారు వచ్చే మార్గాల ప్రధాన గేట్లకు తాళాలు వేసి వేలాదిగా పోలీసులు కాపలా ఉన్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క విద్యార్థి బయటకు వచ్చిన మీ జీవితాలు నాశనం అవుతాయి కేసులు కోర్టుల చుట్టూ తిరగాల్సి ఉంటుందని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న బిజెపి

## ముస్లింలను నష్టపరుస్తున్న ప్రధాని మోడీ నిర్ణయాలు



**కొత్తగూడెం మార్చి 31(నిఘా న్యూస్)**
అనాది నుంచి మాతారసమరస్యానికి వేదికగా,ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా కొత్తగూడెం నియోజకవర్గం నిలుస్తోందని, పండుగలన్నీ కులమాతలకతీతంగా జరుపుకుంటూ ఐక్యతను చాటడం హర్షణీయమని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగను సందర్భంగా సోమవారం బోడగుట్ట ఈద్గాలను సందర్శించి రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భిన్న మతాలు, విభినన్న కులాల సమ్మేళనమే భారత దేశమని, అందరం కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని, దేశం అభివృద్ధివైపు పయనిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు ఆచరించే ఫిత్రా, జకార్త్ వంటి నియమాలు పేద వాడి ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకున్నవేనని, సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలితీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైనది, మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరిస్తే సమాజంలో శాంతి ఆవిష్కృతమవుతుందన్నారు. ముస్లింలకు రాంజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందని, అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తెచ్చేందుకు పూనుకుందన్నారు. రంజాన్ మాసంలో ఈ బిల్లును తెరపైకి తెచ్చి ముస్లిం కుటుంబాలను ఆందోళనకు గురి చేస్తోందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థకు పెను ప్రమాదమని, రాజ్యంగా పరిరక్షణకు, లౌకిక వాదాన్ని కాపాడేందుకు దేశ ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, ఈద్గాల అధ్యక్షులు ఫారూఖ్ ఏస్థాని, డిఎస్పీ రహమాన్, అబిద్ హుస్సేన్, జహంగీర్ షరీఫ్, రబ్ సహాబ్, యూసుఫ్, జావీద్ సాటే, బాసిత్, ఖాద్రి, యాకుబ్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య,భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నేరెళ్ల శ్రీనివాస్, పి సత్యనారాయణా చారి పాల్గొన్నారు.

# బీజాపూర్ జిల్లాలో మరో ఎన్కౌంటర్

## 45 లక్షల రివార్డ్ కలిగిన మహిళ మావోయిస్టు, సెంట్రల్ కమిటీ మెంబర్ హతం

**చింతూరు మార్చి 31 (నిఘా న్యూస్)**




ఛత్తీస్గడ్ రాష్ట్రంలో వరుస ఎన్కౌంటర్లతో దండకారణ్యం దద్దరిల్లుతోంది. మావోయిస్టు ఏరివేతకు ప్రత్యేకంగా నియమింప పడ్డ డీఐజీ సుందర్ రాజ్ పట్వా, డీఐజీ కమలోచన్ కస్యప్ తెలిపిన ప్రకారం ఆదివారం నుండి జిల్లా రిజర్వుడు గార్డ్, బి ఎఫ్ ఆర్, డి డబ్ల్యూ ఎ భద్రత దళాలు బీజాపూర్ జిల్లా సరిహద్దుల్లోని నెల్గొడా, అకేలి, బేలన్నార్ గ్రామ సమీపంలోని గుట్టలపై మావోయిస్టులు ఉన్నారని సమాచారంతో ఆదివారం నుండి గాలింపు చర్యలు ముమ్మరం చేసామన్నారు. సోమవారం ఉదయం బేలనార్ అడవుల్లో మావోయిస్టులు భద్రత దళాలు పై జరిపాయని భద్రత దళాలు కూడా రెండు గంటలసేపు కాల్పులు జరిపి అనంతరం ఆ ప్రాంతాన్ని పరిశీలించగా ఒక మహిళ మావోయిస్టు మృతి చెందారని తెలిపారు. సంఘటనా స్థలంలో ఒక రైఫిల్, ఒక లాప్టాప్, పేలుడు సామాగ్రి, రోజువారీ ఉపయోగించే వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మృతి చెందిన మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక ఏలియస్ భాను ఎలియాస్ సరస్వతి, ఏలియస్ దమయంతి గా గుర్తించామని తెలిపారు. ఈమె స్వగ్రామం వరంగల్ జిల్లాలోని ఖండవల్లి గ్రామమని తెలిపారు. ఎల్.ఎల్.బి చదువుకొని మావోయిస్టుల సెంట్రల్ కమిటీ రీజనల్ బ్యూరో పత్రిక నడుపుతోందని తెలిపారు. దండకారణ్యానికి ప్రెస్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ అబ్బాయి చత్తీస్గడ్ రాష్ట్రంలో 25 లక్షలు, తెలంగాణలో 20 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు. ఈమె 1996 నుండి మావోయిస్టుల్లో వివిధ పదవుల్లో పనిచేస్తుందని తెలిపారు. ఎన్కౌంటర్ జరిపిన జవాన్లను డిఐజి సుందర్ రాజ్ పట్వా, కమలోచన్ కస్యప్ అభినందనలు తెలిపారు.

# తండ్రిని కాపాడబోయి తనయుడు సైతం మృతి



**బోనకల్లు మార్చి 31(నిఘా న్యూస్)**
చెరువులో మునుగుతున్న తండ్రిని కాపాడబోయి తండ్రితో పాటు కొడుకు కూడా మృత్యువాతపడ్డ సంఘటన ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం ఆళ్లపాడు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పఠాన్ యూసుఫ్ మియా (65) కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయాడు. ఇంటి సమీపంలో గల ఊర చెరువులోకి దిగాడు.నీటిలో మునిగి పోతుండడాన్ని గమనించిన కొడుకు పఠాన్ కరీముల్లా (45) తండ్రిని కాపాడేందుకు చెరువులోకి దిగాడు.గతంలో చెరువులో ప్రోక్లైన్ల ద్వారా పెద్దపెద్ద గోతులు తీసి మట్టిని తరలించారు. మట్టి తోలకాలు జరపడం వల్ల గోతులన్నీ నీటితో నిండిపోయి ఉన్నాయి.తండ్రి తన కళ్లముందే చెరువు నీటిలో మునిగి పోవడంతో కాపాడేందుకు తాను కూడా వెళ్లి అదే చెరువులోని గోతిలో మునిగిపోయాడు.దీంతో తండ్రి కొడుకులు ఇద్దరూ మృతి చెందారు. స్థానికులు గుర్తించి చెరువులోకి దిగి మృతదేహాలను వెలిగితీశారు. అప్పటివరకు గ్రామంలో ముస్లింలు రంజాన్ పండుగ జరుపుకుని ఆనందంగా ఉన్న సమయంలో ఒక్కసారిగా విషాద చాయలు అలుముకున్నాయి.యూసుఫ్ మియాకు భార్య ముగ్గురు కొడుకులు. కరీముల్లాకు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు.